


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి
ఆదివారం 25 మే 2025 పేజీలు 8

## ప్రజా సంక్షేమానికి పెద్దపీట

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**పాలమూరు మేజర్ న్యూస్:** ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబ్‌నగర్ నియోజకవర్గానికి చెందిన 76 మంది లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసి ఆయన మాట్లాడారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు ఆపడం లేదని ఆయన స్పష్టం చేశారు. ఐదు లక్షల రూపాయల వరకు ఉన్న రాజీవ్ ఆరోగ్యశ్రీ పది లక్షల రూపాయలకు పెంచామన్నారు. గతబిఆర్ఎస్ ప్రభుత్వం విద్య, వైద్యాన్ని గాలికి వదిలేశారని ఆయన ఆరోపించారు. ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం ఉచితంగా అందించేందుకు ప్రజా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, రామచంద్రయ్య, శ్రీనివాస్ యాదవ్, ఫయాజ్, అవేజ్, అజ్మత్ అలి, ఏర్పుల నాగరాజు, గోవింద్ యాదవ్, సంజీవ్ రెడ్డి, మోయిాజ్, లీడర్ రఘు, ప్రసాద్ ముదిరాజ్, చర్ల శ్రీనివాసులు, ఖాజా, పీర్ మహ్మద్ సాదిక్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

భూములు, ప్లాట్లపై ఉన్న శ్రద్ధ..

## లక్ష్మారెడ్డికి నియోజకవర్గ అభివృద్ధిపై లేదు

- హైవే విస్తరణ బాధితులకు పరిహారం కోసం కృషి చేస్తా
- నష్టపోయిన బాధితులు దరఖాస్తులు ఇవ్వండి పరిహారానికై యత్నం
- జాతీయ రహదారి పనులపై ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు



జడ్చర్లలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ది దారులకు ప్రొసీడింగ్స్ అందజేస్తున్న ఎమ్మెల్యే

**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** భూములు ప్లాట్లు రియల్ ఎస్టేట్ వ్యాపారం ఉన్న శ్రద్ధ నియోజక వర్గ అభివృద్ధి పై లేదని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పై ఘాటు విమర్శలు చేశారు. శనివారం జడ్చర్ల పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. 167 వ నెంబరు జాతీయ రహదారి విస్తరణలో భాగంగా జడ్చర్ల పట్టణ పరిధిలో నిర్మాణాల తొలగింపుతో నష్టపోయిన బాధితులకు పరిహారం ఇప్పించడానికి ప్రయత్నిస్తానని అన్నారు. రోడ్డు విస్తరణలో ఇండ్లు, ప్లాట్లు కోల్పోయిన బాధితులందరూ తమ దరఖాస్తులను తన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇవ్వాలని కోరారు. గతంలో ఉన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తన పార్టీ నేతల ఇళ్లను కాపాడుకోవడానికి హైవే అలైన్‌మెంట్ మార్చారని ఆరోపించారు. ఇతర ప్రాంతాల్లోని హైవే బాధితులకు పరిహారం ఇచ్చిన కేంద్రం, జడ్చర్లకు మాత్రం పరిహారం ఇవ్వకపోయినా కనీసం పట్టించుకోలేదని విమర్శించారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా హౌసింగ్ బోర్డు కాలనీ నుంచి మొదలుకొని కల్వకుర్తి రోడ్డులోని జడ్చర్ల వంద పడకల ఆస్పత్రి వరకూ ఉన్న ఇళ్లు, భవనాలను తొలగించడం జరిగిందని, అయితే ఇతర ప్రాంతాల్లో ఇళ్లు కొట్టేసినప్పుడు నష్టపరిహారం ఇచ్చారని, కానీ జడ్చర్ల పట్టణంలో మాత్రం పరిహారం ఇవ్వకపోయినా గతంలో ఉన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. దీని కోసం కనీసం ఒక లేఖ అయినా ఇచ్చారా అని నిలదీసారు. ఈ విషయం గురించి తాను ఎన్నికలకు ముందు కూడా మాట్లాడానని గుర్తు చేసారు. ప్రస్తుతం జాతీయ రహదారుల విభాగం అధికారులతో ఈ విషయం గురించి తాను మాట్లాడానని, జడ్చర్ల పట్టణంలో నష్టపోయిన బాధితు లకు పరిహారం ఇవ్వాల్సిందేనని స్పష్టం చేసానని తెలిపారు. గతంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తన కార్యకర్తకు సంబంధించిన ఇల్లు కొట్టాల్సి వస్తుందని నేషనల్ హైవే డిజైన్ మార్చారని, ఈ కారణంగానే రోడ్డుకు ఒక వైపు ఎక్కువగా కొట్టేసి, మరోవైపు తక్కువగా కొట్టారని ఇదెక్కడి న్యాయమన్నారు.

2లో

- ప్రభుత్వ విద్యను బలోపితం చేసేందుకు ప్రభుత్వం చర్యలు
- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

ప్రభుత్వ పాఠశాలలో

## విద్యార్థుల సంఖ్యను పెంచాలి



**అచ్చంపేట అర్బన్ మేజర్‌న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర హై పాటశాలలో గత ఐదు రోజుల నుండి నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల శిక్షణ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరై మాట్లాడడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచే దిశగా పాటశాల ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు ప్రభుత్వ పాటశాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని అందుకు అనుగుణంగా ఇప్పటినుంచే ప్రణాలిక ప్రకారం విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు విద్యార్థులకు పాఠశాల ప్రారంభమయ్యే సమయానికి పాఠ్యపుస్తకాలు దుస్తులను ప్రభుత్వం సమకూర్చడం జరుగుతుంది శిక్షణ పొందిన ఉపాధ్యాయులందరూ కూడా శిక్షణలో భాగంగా నేర్చుకున్నటువంటి నైపుణ్య అంశాలను విద్యార్థులకు మరింతగా చేరవేసే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలి. ఉపాధ్యాయులు తాము అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నా, ప్రభుత్వ పాఠశాలలను నిలబెట్టి విద్యను అందరికీ అందే విధంగా కృషి చేయాలని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి సాంకేతిక పరిజ్ఞానాన్ని తరగతి గదిలో వినియోగించడం, మౌలిక భాష, గణిత అభివృద్ధి కార్యక్రమాన్ని కృత్రిమ మేధా ఆధారంగా అభివృద్ధి పరచడం,

మిగతా 2లో



## భూసేకరణ వేగవంతం చేయాలి

- ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారి రవినాయక్

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలో నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు ఎత్తిపోతల పథకాల భూసేకరణ పనులు, పునర్వస పనులు వేగవంతం చేయాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి జి రవి నాయక్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ విసి హాల్లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలిసి నారాయణపేట కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం,రాజీవ్ భీమా ఎత్తిపోతల పథకం కోయిల్ సాగర్ ఎత్తిపోతల పథకం రిజర్వాయర్ పనులలో భూసేకరణ గురించి పనులను ఇరిగేషన్, రెవిన్యూ, సర్వే ల్యాండ్ రికార్డ్స్ శాఖల అధికారులతో సమీక్షించారు. జిల్లాలోని ప్రాజెక్టుల ద్వారా సాగునీరు అయ్యే విధంగా భూసేకరణ, ఇంకా మిగిలిన పెండింగ్లో ఉన్న భూసేకరణ చేయాలన్నారు. జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులకు కృష్ణానది ద్వారాజలాలను వినియోగించడం వల్ల జిల్లాలో సాగునీరు అవసరం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా నారాయణపేట కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ఎత్తిపోతల పథకాల భూసేకరణ పనులపై చర్చించారు. జిల్లాలో 21 గ్రామాలలో సేకరణ జరగగా మక్తల్‌లో 155.38 ఉట్కూర్‌లో 234.16 నారాయణపేటలో 94.33 దామరగిద్దలో 76.35 ప్రోగ్రెస్ ఉందన్నారు. యల్.ఎ. ప్రొపోసల్స్ కానుకూర్తి ట్యాంక్ (749 .ఎకరా )1లక్ష ఎక్కర్స్ గ్రావిటీ కెనల్స్ ఖన్మర్తి, దౌలతాబాద్, పనులలో ప్రాసెస్ అఫ్ ఇన్వెస్టిగేషన్ 1,500 ఎకరాలు ఉన్నట్లు తెలిపారు.

మిగతా 2లో



సూర్య
www.suryaa.com
ఆదివారం
25 మే 2025

## లక్ష్మారెడ్డికి నియోజకవర్గ అభివృద్ధిపై లేదు

(మొదటిపేజీ తరువాయి)

ఇప్పుడు అఖిల పక్షం సమావేశం పెట్టుకున్నప్పుడు గతంలో ఎవరి ఇళ్లు పోకూడదని హైవే అలైన్‌మెంట్ మార్చారో గుండెలపై చేయి వేసుకొని ఆలోచించాలని నాయకులకు హితవు పలికారు. ఈ అలైన్ మెంట్ మార్చినప్పుడు లక్ష్మారెడ్డి ఏం ఆలోచించారని, ఈ విషయంగా అసలు ఆయనకు అవగాహన ఉందా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ భూములకు, దేవుని భూములకు ఎన్వోసీలు తెచ్చుకోవాలి, ప్లాటింగ్ చేసి ఎలా అమ్ముకోవాలనే ఆలోచన తప్ప నియోజకవర్గాన్ని ఎలా అభివృద్ధి చేయాలనే ఆలోచన కూడా మాజీ ఎమ్మెల్యేకు లేకుండా పోయిందని దుయ్యబట్టారు. ఈ కారణంగా నష్టపోయిన వారికి పరిహారం ఇప్పించడానికి తాను ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. దీని కోసం రహదారి విస్తరణలో నష్టపోయిన జడ్చర్ల పట్టణ వాసులు తమ వివరాలతో కూడిన దరఖాస్తులను తన క్యాంపు కార్యాలయంలో అందించాలని కోరారు. ఈ విషయాన్ని తాను కేంద్ర జాతీయ రహదారుల శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి బాధితులందరికీ పరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తానని హామీ అనిరుధ్ రెడ్డి హామీ ఇచ్చారు.

## విద్యార్థుల సంఖ్యను పెంచాలి

(మొదటిపేజీ తరువాయి)

పాఠశాల విద్యలో నూతనంగా ప్రవేశ పెట్టబడుతున్న కృత్రిమ మేధా పాఠ్యాంశాలను పిల్లలకు అందించడం అనే మూడు నూతన విషయాలతో ఎఫ్ఎల్ ఎన్ శిక్షణ రూపొందించ బడిందని దీన్ని ఉపాధ్యాయులు అందిపుచ్చుకొని ప్రభుత్వ పాఠశాల విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఆదేశించారు కార్యక్రమంలో అచ్చంపేట ఎంఇఓ జీవన్ కుమార్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గంగాపురం రాజేందర్, మున్సిపల్ కౌన్సిలర్ గౌరీ శంకర్, గోపాల్ రెడ్డి , ఉపాధ్యాయులు సిఆర్పిలు పాల్గొన్నారు

## భూసేకరణ వేగవంతం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, సి.ఈ.రమణారెడ్డి ఎస్.ఈ.హచ్. టి.శ్రీధర్ ఈ.ఈ. బ్రహ్మం, ఈ.ఈ.ప్రతాప్ సింగ్,ఆర్.డి.ఓ. రాంచందర్, తహసీల్దార్‌లు నీటిపారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అధికారులు లేకుండానే పనులు చేస్తున్న వైనం




**అలంపూర్ మేజర్ న్యూస్ :** ఇదేమని ప్రశ్నించగా మా కాంట్రాక్టర్ చెప్పిందే చేస్తామంటున్న వర్కర్లు జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ యార్డ్ నందు ప్రజల రాకపోకలకై లెఫ్ట్ రైట్ చిన్నపాటి బ్రిడ్జి నిర్మిస్తూ స్లోప్ చేస్తున్నారు గత రెండు రోజుల క్రితం ఏఈ రాజశేఖర్ సస్పెండ్ కావడంతో అధికారులు కాంట్రాక్టర్ కుమ్మక్కై ఆడిందట పాడింది పాటగా మున్సిపల్ అధికారులు లేకుండానే పనులు చేస్తూ ఒక బస్తా సిమెంటుకు 12 గంపలు ఇసుక 75% కంకరతో కూడిన దస్టును 14 గంపలు వేసి గ్రైండ్ చేస్తు జెసిబి తో తీసుకువెళ్లి నిర్మాణం చేస్తున్నారు. ఈ విషయమై పలుమార్లు మున్సిపల్ కమిషనర్‌కు విలేకరులు ఫోన్ చేయగా స్పందనరాలేదు. కొద్దిసేపటికి ఏమైందే ఏమో కానీ వర్క్ జరుగుతున్న చోటికి వచ్చి కారు నుంచే బూతు మాటలు చూస్తూ మీ పని మీరు కానివ్వండి అన్నట్టు వెళ్లిపోయాడు. ఈ విషయం చూసిన ప్రజలు మున్సిపాలిటీ అధికారులు కాదని కనీసం కాంట్రాక్టర్ పని చేస్తున్న ఒక్క అధికారి లేకుండా ఇలా ఎలా పని చేస్తారంటూ మండపడు తున్నారు. ఇలాంటి అధికారులపై కలెక్టర్ చర్యలు తీసుకుంటున్న ఇంకా మున్సిపల్ కమిషనర్‌తో పాటు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

## ఆగిన ట్రాక్టర్కు ఢీకొట్టిన షిఫ్ట్ డిజైర్ ఇద్దరికి గాయాలు



**దేవరకద్ర మేజర్‌న్యూస్:** దేవరకద్ర మండల పరిధిలోని చౌదరిపల్లి మన్నెంకొండ శివారు భాగంలో. రోడ్డుపైన టైరు పంచర్ న ట్రాక్టర్కు. ఢీకొట్టిన షిఫ్ట్ డిజైర్ కారు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం ఇలా ఉన్నాయి.. నారాయణపేట జిల్లా నర్వ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన లావణ్య. నరేష్ .వారి కుటుంబ సభ్యులు వారి గ్రామం నుండి హైదరాబాద్ వెళు తుండగా. స్థానిక చౌదరిపల్లి మన్నెంకొండ శివారు దగ్గర రోడ్డుపైన ఆగి ఉన్న ట్రాక్టర్ కు ఢీకొని. లావణ్య 26 సంవత్సరాలు చిన్నారికి .ఇద్దరికీ గాయాలయ్యాయని. వెంటనే స్థానికులు గమనించి కుటుంబ సభ్యులు కలిసి అంబులెన్స్ లో జిల్లా ఆసుపత్రికి తరలించారని స్థానికులు తెలియజేశారు.





# జర్నలిస్టు అనడానికి అక్రిడేషన్ ప్రామాణికం కాదు

**- ప్రభుత్వ యంత్రాంగం జర్నలిస్టుల పట్ల వివక్షపూరితమైన వైఖరి వీడాలి**

**- జర్నలిస్టులకు అండగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టిడబ్ల్యూజెఎఫ్**

**- రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయకుమార్**



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని శాంతినికేతన్ హైస్కూల్లో జర్నలిస్టు ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్ హాజరై మాట్లాడుతూ జర్నలిస్టులు అందరూ ఐక్యతతో ఉండాలనీ కొంతమంది అక్రిడేషన్ లేదనే పేరుతో వివక్ష చూపడం సరైనది కాదని ఇది చట్టవ్యతిరేకమైన చర్యఅని. జర్నలిస్టును గుర్తించడం అంటే భారత ప్రభుత్వం ఆమోదించిన పత్రిక గుర్తింపు కార్డు మాత్రమే ప్రామాణికంగా తీసుకోవాలని అన్నారు. అక్రిడేషన్ అనేది ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకంలో భాగంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఇలా కాకుండా అక్రిడేషన్ లేదనే పేరుతో జర్నలిస్టుల పట్ల ప్రభుత్వ అధికారులు, సహజర్నలిస్టులు వివక్ష చూపించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము అని అన్నారు.జాతీయ కౌన్సిలర్ నెంబర్ గద్దెగూడెం యాదన్న మాట్లాడుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రతి జర్నలిస్టుకు అండగా ఉంటుందనీ ,ప్రభుత్వం జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగస్వామ్యం ఉండాలని డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .అలాగే జర్నలిస్టులపై దాడులను అరికట్టడంలో ప్రభుత్వ యంత్రాంగం ముందు వరసలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ మహదేవ్, జిల్లా బ్రాడ్ కాస్టింగ్ ప్రధాన కార్యదర్శి మద్దిలేటి, అబ్దుల్ సాలెం, కర్నే కె బాలరాజ్, సిద్దు, మ్యాతరీ గోపాల్, జంషీర్ అలీ, నవీన్ కుమార్, నాగేంద్ర, లక్ష్మణ్, జంషీర్ హాలీ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పాలన అధికారుల రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు.. జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



**గద్వాల మేజర్ న్యూస్:** గ్రామ పాలన అధికారుల రాత పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు. గ్రామ పరిపాలన అధికారుల పరీక్ష ఏర్పాట్లపై హైదరాబాద్ నుండి సీసీఎల్ఏ సెక్రటరీ నవీన్ మిట్టల్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి పాల్గొని మాట్లాడుతూ, జిల్లాలో గ్రామ పాలన అధికారుల నియామకం కోసం ఈ నెల 25న (ఆదివారం) జరిగే రాత పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందని సిసిఎల్ఏ సెక్రటరీకి కలెక్టర్ వివరించారు. జిల్లాలో గ్రామపాలన అధికారుల రాత పరీక్ష విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సిబ్బందిని కేటాయించడం జరిగిందని, ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా రాత పరీక్ష జరిగేలా అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలో 81 మంది అభ్యర్థులు గ్రామ పాలన అధికారుల నియామక రాత పరీక్షకు హాజరు కానున్నారని, వీరికి జోగులాంబ గద్వాల పట్టణంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్ష ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.30 గంట వరకు కొనసాగుతుందని తెలిపారు. గంట ముందు నుండే అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోనికి అనుమతిస్తామని, కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా పర్యవేక్షణ నిర్వహించడం జరుగుతుందని, నియమ నిబంధనలు తు.చ. తప్పకుండా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పరీక్షా కేంద్రంలోని అన్ని గదులలో అభ్యర్థులకు తగిన సదుపాయాలు కల్పించే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, ఏ ఓ నరేందర్, తహసిల్దార్ మల్లికార్జున్, పరీక్ష నిర్వాహకుడు ఇమ్మానుయేల్, ఈడియం శివ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా సిఎం రిలీఫ్ ఫండ్ : జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరిత



**గద్వాల మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ సరిత క్యాంప్ కార్యాలయంలో గద్వాల నియోజకవర్గం కుర్వ శ్రీనివాసులు 60.000,చిన్న ఖాజా ఉస్సేన్ 60,000,మహ్మద్ రఫీ 36,000,వినోద్ 60000, కిష్టన్న 60,000,వడ్డే నల్లన్న 28,000 మొత్తం 3,04,000/- రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ. పేద నిరుపేద కుటుంబానికి అండగా ప్రభుత్వ సహాయ నిధి కింద సిఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ అందజేస్తుందన్నారు,ప్రతి ఒకరు ప్రభుత్వ పతకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు,పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,నీలిపల్లి ప్రకాశ్,బాలకృష్ణ నాయుడు,లత్తిపురం వెంకట్రామిరెడ్డి, అహ్మద్ ఆలీ,అయ్యప్ప,ఎల్కూర్ నర్సింహులు, తిమ్మప్ప, జంగం శేఖరయ్య,చేపల చిన్న,సిక్కిల మల్దకల్, నాగన్న,తిమ్మప్ప,లక్ష్మణ్, ధోని ఆంజనేయులు,మేస్త్రీ కృష్ణ తదితరులు ఉన్నారు.

## నిజాంబాద్ గ్రామంలో ఘనంగా ఆంజనేయ స్వామి విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్టాపన

**- పాల్గొన్న ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యేలు**







**వంగూరు మేజర్ న్యూస్.** మండలంలోని నిజాంబాద్ గ్రామంలో శనివారం శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ మరియు ధ్వజస్తంభ ప్రతిష్టాపన తో పాటు బొడ్రాయి పండుగ ను గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.గ్రామస్తులు గత మూడు రోజులుగా నియమనిష్టలతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గురువారం గణపతి పూజ శుక్రవారం మండవ పూజలు రుద్రహోమాలు శనివారం శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్ట తోపాటు బొడ్రాయి పునః ప్రతిష్ట చెన్నకేశవ స్వామి పోచమ్మ ఎల్లమ్మదేవతల పునః ప్రతిష్ట కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ విచ్చేసి విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భముగా నిర్వాహకులు ఆయనకు స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు జైపాల్ యాదవ్ మాజీ ఎంపీ పి రాములు విచ్చేసి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. వారికి స్వాగతం పలికి నిర్వాహకులు సన్మానించారు. అనంతరం మూడు రోజులు నిర్వహించిన కార్యక్రమాల్లో భాగంగా విచ్చేసిన భక్తులకు అచ్చంపేట యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య ఎడ్ల నరేష్ యాదవ్ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా కుంభం శివకుమార్ రెడ్డికి సన్మానం



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న నల్లవల్లి గ్రామపంచాయతీ కి చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాస్ యాదవ్ కుమారుని జన్మదిన వేడుకలకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నారాయణపేట నియోజకవర్గం ఇన్చార్జి కుంభం శివకుమార్ రెడ్డికి ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఉన్న పలు సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై విద్యాసాగర్ గౌడ్, నాయకులు శేఖర్ ,రామస్వామి, రఘునాథ్, నరసింహారెడ్డి , విక్రమ్ గౌడ్, రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీ-పీసీసీ అధ్యక్షుని జన్మదిన వేడుకలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామచంద్రయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని మహేష్ కుమార్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ హరలింగం,ఏఎంసి డైరెక్టర్ శివకుమార్, మండల యువత అధ్యక్షులు నీలకంఠ, ఎండి మహేక్,కోట్ల రాజేష్,బంక వెంకటయ్య, రమేష్ గౌడ్, ప్రేమ్ చంద్, శ్రీహరి, కొల్లి నరసింహులు, చిర్ప సత్యం, ఎరుకలి రాము,మరికంటి నర్సింలు, బి.నర్సింలు, దద్వాయి సత్యం,( శీకాంత్, లక్ష్మణ్, యాదగిరి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో భక్తుల సందడి



**మల్దకల్ మేజర్ న్యూస్:** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దే వా ల య ం ల లో శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ఎ ం ం క ం క ల ం తీర్చుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయా నికి వచ్చిన భక్తులకు ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు ఏమో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో మల్దకల్ గ్రామానికి చెందిన గద్వాల టీచర్ సాయన్న కవిత దంపతులు అన్నదానం ఏర్పాటు చేయగా పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు

## ఘనంగా దున్న సురేష్ జన్మదిన వేడుకలు



**కల్వకుర్తి మేజర్న్యూస్:** పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు దున్న సురేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి, జిల్లా ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు శేఖర్, మాజీ కౌన్సిలర్లు ఎజాస్, రవీందర్, మార్కెట్ డైరెక్టర్ రామకాంత్ రెడ్డి, యువ నాయకులు సంతు యాదవ్, పడకంటి వెంకటేష్ తదితరులు శాలువా తో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం కేక్ కట్ చేయించి అందరికీ పంచిపెట్టారు, ఈ కార్యక్రమంలో నాయకులు, పుస్తకాల రాహుల్, పాండురంగారెడ్డి, చిన్న, కిరణ్, రామకృష్ణ, తదితరులు ఉన్నారు.

## తెగుళ్ల నివారణకు విత్తన శుద్ధి ఖచ్చితంగా పాటించాలి : అసిస్టెంట్ ప్రొఫెసర్ భాను శ్రీ






**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి మండల పరిధిలోని చందాపూర్ గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ కళాశాల పాలెం అసిస్టెంట్ ప్రొఫెసర్ భాను శ్రీ మాట్లాడుతూ పంటలలో తెగుళ్ల నివారణకు విత్తన శుద్ధిని ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. దీనివల్ల పంటలలో వచ్చే తెగుళ్ళని విత్తన శుద్ధితో నివారించుకోవచ్చు అని తెలిపారు. రైతులు ఆయా పంటలకు సూచించిన మోతాదులో రసాయనిక ఎరువుల వినియోగం ఉండాలన్నారు. భూసారం పెంపొందించుట కొరకు రైతుల పచ్చి రొట్టె జీలుగ, జనుము మరియు పిల్లి పెసర వంటి పచ్చిరొట్ట పైర్లు 40 రోజులు ముందుగానే వేసుకుని పూత దశలో కలియ దున్నుకోవాలన్నారు. దీనివల్ల భూసారం దెబ్బ తినకుండా ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా వరి పంట మరియు ఇతర పంటల కోతల అనంతరం కొయ్యలను తగలబెట్టరాదని వాటిని భూమిలో కలియదున్నాలని తెలిపారు. వివిధ పంటలలో యాజమాన్య పద్ధతులు, రసాయనిక ఎరువుల వాడకం, పురుగు మందుల పిచికారి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వ్యవసాయ అధికారి కురుమయ్య మాట్లాడుతూ 1) యూరియా తక్కువ వాడటం 2) అవసరం మేరకు రసాయన ఎరువులు వాడటం 3) విత్తనాలు కొన్న రశీదులు భద్రపర్చుకోవడం 4) పంటలు మార్పిడి 5) చెట్లు పెంచి పర్యావరణ%శీ% ని సంరక్షణ చేయడం గురించి వివరించారు. ఉద్యాన శాఖ అధికారి శివతేజ మాట్లాడుతూ ఆహార పంటలతో పాటు కాయగూరలు ఆకుకూరలు పండ్ల తోటలు మరియు ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేయాలని రైతులను కోరడం జరిగింది. పాలెం వ్యవసాయ కళాశాల శాస్త్ర వేత్తలు హరీష్, శివకుమార్, మండల వ్యవసాయ అధికారి కురుమయ్య, ఉద్యాన శాఖ అధికారి శివతేజ ఏఈఓ శ్రీనివాస్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి బిల్లులు మూడు నెల్లవుతున్న ఇవ్వరా? : బాల్ రామ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:.** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధి కూలీల బిల్లులు ప్రతి వారం కోసారి చెల్లించాల్సి ఉండగా నారాయణపేట జిల్లాలో ఎక్కడ కూడా ఆ నిబంధనలను అధికారులు పాటించడం లేదని మూడు నెలలు అవుతున్న ఉపాధి కూలీలకు కూలి చెల్లించడం లేదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల రాం విమర్శించారు. శనివారం రోజు నారాయణపేట మండల పరిధిలోని చిన్న జట్రం ఆంత్వార్ గ్రామాల ఉపాధి కూలీలు పనిచేస్తున్న పని ప్రదేశాలను సందర్శించి వారితో మాట్లాడారు. కూలీలకు పని ప్రదేశంలో టెంట్లు పనిముట్లు ,మంచినీళ్లు, ప్రథమ చికిత్స వంటి కనీస సౌకర్యాలను కల్పించాల్సిన అవసరాలను ప్రభుత్వం మర్చిపోయిందని విమర్శించారు. ఉపాధీ హామీ పథకంలో పనిచేస్తున్న క్షేత్ర సహాయకులకు కూడా మూడు నెలలు గడుస్తున్నా వేతనాలు అందివ్వడం లేదని విమర్శించారు. కూలీల , క్షేత్ర సహాయకుల సీనియార్ మేటిల సమస్యలు పరిష్కరించాలని మే 26 సోమవారం రోజు నారాయణపేట జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాలో కూలీలు, క్షేత్ర సహాయకులు, సీనియార్ మేటీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

## విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగించాలి : మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్




**లింగాల, మేజర్ న్యూస్:** విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగే విధంగా ఉపాధ్యాయులు బోధించినప్పుడే విద్యార్థుల నుండి మంచి ఫలితాలు పొందవచ్చునని మండలవిద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్ సూచించారు. లింగాల హైస్కూల్లో నిర్వహిస్తున్న మండలస్థాయి ప్రాథమిక ఉపాధ్యాయుల ఐదు రోజుల శిక్షణ శిబిరం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అక్షరాస్యత శాతం పెంచడానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని తెలిపారు. అందులో భాగంగా ఉపాధ్యాయుల విద్యా బోధన పటిష్టం చేయడానికి నిర్వహించిన శిక్షణ తరగతుల్లో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో అమలు చేసి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయాలని అన్నారు. బోధన నైపుణ్యాలు మెరుగుపడితే పఠన లెక్కింపు, విశ్లేషణాత్మక ఆలోచన, సమార్ధ్యాలు ,విద్యార్థులు లక్ష్య నిర్ధారణ అలవాటు చేయాలని అన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో వస్తున్న విప్లవాత్మకమైన మార్పులకు అనుగుణంగా నూతన పద్ధతులను అవలంబించి విద్యార్థులు చదువులో రాణించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థి జీవితంలో ప్రాథమిక విద్య కీలకమని, విద్యాబోధనలో నేర్చుకున్న మెలకువలను అమలు చేస్తూ ఆంగ్లమధ్యమాన్ని బలోపేతం చేయాలని కోరారు. ఆర్పీలుగా వ్యవహరించిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు బాల ఆంజనేయులు, జ్యోతి, వెంకటేష్ ,ఏజాజ్, శ్రీను, సౌజన్య, భీమమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను పరిశీలించిన జాబితాను వెంటనే జిల్లా స్థాయికి సమర్పించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



**గద్వాల మేజర్ న్యూస్ :** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను పూర్తిచేసి, పరిశీలించిన జాబితాను వెంటనే జిల్లా స్థాయికి సమర్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. ఐ.డి.ఓ.సి. కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరమ్మ ఇండ్లు,రాజీవ్ యువ వికాసం పథకం పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాలు, మున్సిపాలిటీల వారీగా ఇందిరమ్మ ఇళ్ల అర్హులైన లబ్ధిదారుల జాబితాను ప్రభుత్వ నిబంధనల మేరకు పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు. అర్హుల వివరాల జాబితాను వెంటనే అందజేయాలని అన్నారు. పైలట్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి, సంబంధిత ఎ.ఈ.లు క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పర్యవేక్షించాలన్నారు.ఎ.ఈ లు పంచాయితీ కార్యదర్శులతో సమన్వయం చేసుకుంటూ లబ్ధిదారులు నిర్మాణం పనులను ప్రారంభించుకొనే విధంగా ప్రోత్సహించాలని ఆదేశించారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో, ప్రతి గ్రామంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.వర్షాల కారణంగా వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉన్నందున,అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలనను జాప్యం లేకుండా వేగవంతంగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా జరగాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రాధాన్యత క్రమంలో ఎంపిక జరగాలని అన్నారు. లబ్ధిదారుల వివరాల సాఫ్ట్ కాపీని బ్యాంకులకు వెంటనే పంపించాలని,అలాగే సెక్టార్ వారీగా నాన్ లింకేజ్ బ్యాంకింగ్ వివరాలతో జాబితా సిద్ధం చేయాలని ఎంపీడీఓలకు సూచించారు. సోమవారంలోపు లబ్ధిదారుల బ్యాంక్ వివరాల నిర్ధారణను పూర్తి చేసి,తుది జాబితాను జిల్లా కార్యాలయానికి సమర్పించాలని అన్నారు. అధికారులు,బ్యాంకర్లు పరస్పర సమన్వయంతో పని చేసి, నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు,ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ రమేష్ బాబు, ఎల్డీయం శ్రీనివాస రావు, పి.డి హౌసింగ్ శ్రీనివాసులు,మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలు,స్పెషల్ ఆఫీసర్లు,తదితరులు పాల్గొన్నారు.

## జడ్చర్లలో జాతీయ రహదారి వల్ల

# బాదేపల్లికి అన్యాయం జరగకుండా చూడాలి

## - ఎమ్మెల్యేకి వినతి పత్రం అందజేసిన నాయకులు



ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు



అఖిలపక్షంలో మాట్లాడుతున్న నాయకులు

**జడ్చర్ల అర్బన్, మేజర్‌న్యూస్:** జడ్చర్ల పట్టణంలో కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తున్న జాతీయ రహదారి 167 విస్తరణ వల్ల బాదేపల్లి పట్టణంలోని పాతబజార్‌కి బస్సులు, ఇతర భారీ వాహనాల రాకపోకలు నిలిచి పోతుండటంతో తమకు అన్యాయం జరగకుండా చూడాలని కోరుతూ జడ్చర్ల అఖిల పక్షం నాయకులు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. శనివారం పట్టణంలోని గౌడ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అఖిల పక్ష సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ పట్టణంలో సిగ్నల్ గడ్డ దగ్గర నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ వల్ల పాత బజార్, పద్మావతి కాలని, చైతన్య నగర్ తదిర కాలనీలకు స్కూల్ బస్ లు రావడానికి లేకుండా పోతుందని, ఇప్పటికే పాత బస్టాండ్ కు ఆర్టీసీ బస్సుల రాకపోకలు నిలిచి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి అంటే పట్టణాలు, గ్రామాల ప్రజలకు మేలు జరిగేదిగా ఉండాలని కానీ ఈ రోడ్డు వలన రవాణా సౌకర్యం లేక పూర్తిగా నష్టపోయే పరిస్థితి నెలకొందని అన్నారు. గత ప్రభుత్వ హయంలో మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జాతీయ రహదారి విస్తరణ పనులలో కొన్ని మార్పులు చేయించి ప్రజలకు వ్యాపారులకు ఎలాంటి నష్టం జరగదు అని చెప్పడంతో అందరూ మౌనంగా ఉన్నారని కానీ ఇప్పుడు జాతీయ రహదారి అధికారులు రోడ్డు విస్తరణలో బాగంగా వేస్తున్న ఫ్లై ఓవర్ వల్ల బాదేపల్లి కి బస్సులు భారీ వాహనాలు వచ్చే అవకాశం లేదని చెప్పడంతో అందరూ కంగుతిన్నామని వాపోయారు. జిల్లా అధికారులకు, ప్రజా ప్రతినిధులకు తమ సమస్యను తీసుకెళ్లి బదేపల్లి కి నష్టం జరగకుండా చూడాలని అన్నారు. సమావేశం అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి నీ కలిసి జాతీయ రహదారి వల్ల గ్రామానికి జరిగే నష్టాన్ని వివరించారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే తాను నేషనల్ హైవే అధికారులతో మాట్లాడతానని త్వరలోనే వారితో కలిసి ఫ్లై ఓవర్ పనులను పరిశీలించి ఎవ్వరికి ఎలాంటి నష్టం జరగకుండా ఉండేందుకు తీసుకోవలసిన చర్యల పై చర్చిస్తానని అన్నారు. కార్యక్రమంలో అఖిల పక్షం నాయకులు సీతారాం, పిట్టల మురళి,రామ్ మోహన్, సాహితీ రెడ్డి, అమర్ నాథ్ గౌడ్, బలవర్ధన్ గౌడ్, బాదేపల్లి రంజిత్ బాబు, హుస్నాబాద్ రాంరెడ్డి, ప్రశాంత్ రెడ్డి, ఉమాశంకర్ గౌడ్,నంద కిషోర్ గౌడ్, జినురాల సత్యం, శ్రీనివాసులు, కోనేటి మురళి, హఫీజ్, అనిల్,వెంకటేశ్వర్ రెడ్డి, నర్సింహ, ముచర్ల కృష్ణయ్య, ఎంబి బాల కృష్ణ, గుండు వెంకటేష్, అశోక్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## జడ్చర్ల నియోజవర్గం బాదేపల్లి ప్రజల మౌన లేఖ

**గౌరవ నియులైన జడ్చర్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి నమస్కరించి వ్రాయునది.**
**విషయం :** బాదేపల్లి ప్రజలు మీకు చేసిన ద్రోహం ఏమిటో తెలుసుకునుట గురించి.
అయ్యా :

మేము అనగా బాదేపల్లి రంగారావు తోట, చైతన్య నగర్, పద్మావతి, పాత బజార్ తదితర కాలనీల ప్రజలమైన మేము గత రెండు దశాబ్దాలుగా మీకు ఇక్కడి నుంచి ఎమ్మెల్యే గెలిచేందుకు అవకాశం ఇవ్వడం మేము చేసిన తప్పా..? మీరు మా ప్రాంతాల్లో పర్యటిస్తే మీకు బ్రాహ్మ రథం పట్టడం మా తప్పా..! మీరు తెలంగాణ ఉద్యమాలు చేస్తే మేము నీకు అండగా ఉండడం మా పాపమా.. మీరు ఏక ధాటిగా పదేళ్ళు పాలన చేసి మీ అనుచరులు అనేక భూములు కబ్జాలు చేసిన నోరు మెదపక పోవడం ఇక్కడ పుట్టిన మా తప్పా... ఏం చేశామని మీరు జాతీయ రహదారి విస్తరణలో పాతబజార్‌తో పాటు ఇతర కాలనీల ప్రజలకు రవాణా సదుపాయాలు లేకుండా చేశారో సమాధానం చెప్పాలి. మీరు అధికారంలోకి వచ్చాక పాత బస్టాండ్ మూత పడిపోవడమే కాకుండా అప్పటివరకు నడిచే ఆర్టీసీ బస్సులు నడవకుండా చేసిన చూస్తూ ఊరుకున్నామని మామీద కోపమా.. సిగ్నల్ గడ్డ పై ఎన్నో ఏళ్లుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం మీద మీకేమైనా ద్వేషమా ఏకంగా అక్కడ చౌరస్తానే లేకుండా చేశారా.. అసలు సిగ్నల్ గడ్డ నుంచి. పాత బస్టాండ్‌కి రోడ్డు మార్గంలో బస్సులు, లారీలు వెళ్లవని మీకు తెలిసిన ఇన్నాళ్లు ఎందుకు మౌనంగా ఉన్నారో మాకు సమాధానం చెప్పండి. మా పిల్లలకు స్కూల్ బస్‌లు, కాలేజీ బస్సులు రాకపోతే వారి భవిషత్ ఏమవుతుంది అనే కనీస ఆలోచన కూడా మీరు చేయలేదా...

***అసలు బదేపల్లి అనే పేరును మీరు కనుమరుగు చేయాలని అనుకున్నారా..!***



మాకున్న అనుమానాలకు మీరు ఒక బాధ్యత గల మాజీ ప్రజా ప్రతినిధిగా సమాధానం చెప్పితీరాలి అని సవినయంగా కోరుకుంటున్నాం.

**ఇట్లు**
**మీ బాదేపల్లి ప్రాంత ప్రజలం**
**జడ్చర్ల నియోజకవర్గం**

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నిక



**మాగనూరు మేజర్స్ న్యూస్ :** మండల కేంద్రం లోని శ్రీ లక్ష్మీనర సింహస్వామి ఆలయ నూతన కమిటీని శనివారం గ్రామ పెద్దల సమక్షంలో నూతన కమిటీని అనుకున్నారు. అధ్యక్షునికగా ఈడిగి రమేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా పి. భరత్ కుమార్, కోశాధికారిగా కె. కృష్ణయ్య ఎన్నుకున్నారు .సభ్యులుగా దండు సాయిబన్న, పురుషోత్తం రెడ్డి, పుంజనూర్ మహాదేవ్, వాకిటి వెంకటయ్య, గడ్డం నరేష్, రమేష్, శరణప్ప, కురువ బుగ్గప్ప, రంగప్ప, ఎన్నుకున్నారు. పాత కమిటీ సభ్యులైన అధ్యక్షుడు వాబయ్య, ప్రధాన కార్యదర్శి పుంజనూరు బాలు, కోశాధికారి ఆలంకుంట ఆంజనేయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. తదనంతరం పాత కమిటీ ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులు శాస్త్రవేత్తల సూచనలు పాటించాలి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** రైతులు శాస్త్రవేత్తల సూచనలు పాటించి వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించాలని శాస్త్రవేత్తలు కోరారు. శనివారం సింగారం గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో డాక్టర్ పరిమళ కుమార్ డాక్టర్ జె.డి సరిత పాల్గొని రైతులకు పంటల సాగు దిగుబడి పై తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిఏఓ జాన్ సుధాకర్ మాట్లాడుతూ రైతులు కొనుగోలు చేసిన విత్తనాలు పై రసీదులు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఎస్ ఆచార్య ఏవో బాల దినకర్ ఏఈవోలు అనిల్ కుమార్ సుధాకర్ ప్రకాష్ తోపాటు దాదాపు 65 మంది రైతులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల బలోపేతానికి కృషి : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి







**పాలమూరు మేజర్ న్యూస్ :** మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేస్తానని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మహబూబ్ నగర్ పట్టణం లోని నగరపాలక సంస్థ కార్యాలయం ఆవరణలోని మెప్మా భవనంలో ఆర్పీ లకు ఎమ్మెల్యే తన సొంత నిధులతో ఉచితంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ శిక్షణ సెంటర్ ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ నియోజకవర్గం లో ఉన్న మహిళా సంఘాల ఆర్పీలకు కంప్యూటర్ పరిజ్ఞానం అవసరమని భావించి మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పనికి కంప్యూటరీకరణ చేయిస్తున్నారని, కొన్ని రాష్ట్రాల్లో మహిళా సంఘాల వివరాలు కంప్యూట రీకరణ చేస్తున్నారని, భవిష్యత్తు లో మన దగ్గర కూడా ఆ అవకాశం వస్తే ఆర్పీలు వెనుకబడే అవకా శం ఉంటుందన్నారు. ముందుచూపుతో ఆర్పీలకు కంప్యూటర్ శిక్షణ ఇప్పిస్తున్నామని, శిక్షణ పూర్తి చేసుకుంటే మహిళా సంఘాల పద్దులు, వివరాలు, మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న అప్పులు, చెల్లింపులు తదితర సమాచారం ఒకేఒక్కక్లిక్‌తో తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. కంప్యూటరీకరణ వలన ఎలాంటి అవకతవకలు చోటు లేకుండా, పూర్తి పారదర్శకంగా మహిళా సంఘాల కార్యకలాపాలు జరుగుతాయని ఆయన చెప్పారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, అజ్మత్ అలి, మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు పర్యవేక్షకులు గుండా మనోహర్, నాయకులు రామచంద్రయ్య, లీడర్ రఘు, జహీర్, ప్రవీణ్ కుమార్, అక్బర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు నగరపాలక సంస్థ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

***ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి భూమి పూజ..*** మహబూబ్ నగర్ నియోజకవర్గం, హన్వాడ మండలంలోని నాయినోని పల్లి, సల్లోని పల్లి, పల్లెమోని కాలనీ, హన్వాడ లలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ,ముడా, మార్కెట్ కమిటీ చైర్మన్లు మల్లు నరసింహారెడ్డి లక్ష్మణ్ యాదవ్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. అంతకుముందు లబ్ధిదారులకు ఇంటి నిర్మాణానికి సంబంధించిన ప్రొసీడింగ్స్ పత్రాలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం హన్వాడ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులతో జరిగిన సమావేశంలో మాట్లాడారు.ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టించాలని ప్రజా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అందుకే ప్రతి సంవత్సరం 3500 ఇందిరమ్మ ఇండ్లను ప్రతి నియోజకవర్గానికి ప్రభుత్వం కేటాయించిందని, నిరుపేదలకు బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల సందర్భంగా మేము మాట ఇచ్చామని ఆ మాట ప్రకారమే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ ఇంటి నిర్మాణానికి సంబంధించిన ప్రొసీడింగ్స్ పత్రాలను అందించి, భూమి పూజ నిర్వహించుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. గతంలో బిఆర్ఎస్ పాలకులు గారడీ మాటలు చెప్పి ప్రజలను నిలువునా ముంచారని, ఒక్క లబ్ధిదారునికి కూడా డబుల్ బెడ్రూం ఇళ్ళు ఇవ్వలేదని ఆయన మండిపడ్డారు. ప్రతి ఊరిలో ఇందిరమ్మ ఇండ్లు తప్పక కనిపిస్తాయి కానీ, డబుల్ బెడ్రూం ఇండ్లు ఎక్కడా కన్పిస్తలేవని ఆయన అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని ఆయన స్పష్టం చేశారు.

***విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే..*** మహబూబ్ నగర్ నియోజకవర్గం, హన్వాడ మండలం లోని బుద్దారం గ్రామంలో పోచమ్మ, బొడ్రాయి, నాగులు విగ్రహాల ప్రాణప్రతిష్ట మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి పోచమ్మ తల్లి రక్షణగా ఉండి అందరికీ శుభాలను , విజయాలను, కీర్తిని, అష్ట ఐశ్వర్యాలను అందించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం గ్రామంలో కొలువైన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని సందర్శించి , స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ, ముడా,మార్కెట్ కమిటీ చైర్మన్ లతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## దొంగిలించిన ఫోన్‌ను తిరిగి స్వాధీనం : పోలీసులు



**నవాబుపేట్ మేజర్ న్యూస్** మండల పరిధిలోని కొల్లూరు గ్రామానికి చెందిన వడ్ల కల్పన గత నెల 12వ తేదీన తన ఇంటి పనులు చేస్తుండగా తన మొబైల్ ను ఎవ్వరో దొంగిలించడం జరిగింది.కల్పన ఇచ్చిన ఫిర్యాదు మేరకు నవాబుపేట్ ఎస్సై విక్రమ్ ఫోన్‌ను ట్రాక్ చేసి తిరిగి,ఆ దొంగనుండి ఫోన్‌ను స్వాధీనం చేసుకొని శనివారం కల్పనకు తిరిగి ఫోన్‌ను అప్పగించారు.కల్పన ఎస్సై విక్రమ్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఎస్సై పనితీరు పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## పోలేపల్లి యాదయ్య విరాళం.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** తిర్మలాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయం నిర్మాణం కోసం శనివారం దాతలు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,పోలేపల్లి యాదయ్య 1,51,000 లక్ష యాభై ఒక్కవేలు,విరాళము(నగదు) అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మహేశ్వరి మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యంగా నడ్డిరోడ్ పైన ఆపిన లారీ : యువకుడు మృతి



**ధన్వాడ మేజర్ న్యూస్ :** నిర్లక్ష్యంగా అత్యాశతో లారీ లో అధిక బరువు వేసి నడ్డి రోడ్డు పైన లారీ ఆపి ఒక్క నీండు ప్రాణాలు బలిగొన్నారు. వివరాలకొస్తే ఎమ్మెనోనిపల్లి గ్రామ శివారు నందు అధిక బరువు ఉన్న లారీ రోడ్ కు మధ్యలో ఆగివుంది జక్లర్ గ్రామం మక్తల్ మండలానికి చెందిన కొంకలి రాజు తండ్రి శివరాములు వయస్సు 26 తన గ్రామం నుండి పసుపుల గ్రామానికి బైక్ పై వెళ్లే క్రమంలో నిర్లక్ష్యంగా ఆపివున్న లారీని వెనకాల నుండి ఢీ కొని అక్కడే పడిఉన్నాడు. అంబులెన్స్‌లో మహబ



ాబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వారు అక్కడి నుండి ఉస్మానియా ఆసుపత్రి పంపించగా రాత్రి చనిపోవడం జరిగింది. పోస్టుమార్టం అనంతరం శవాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది.మృతుడి తల్లి అంజమ్మ భార్య రాజేశ్వరి సంవత్సరం క్రితమే ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. భార్య ఇప్పుడు 6 నెలల గర్భవతి గా ఉంది.మృతుడు వృత్తి రీత్యా అజాక్స్ డ్రైవర్ గా పని చేసేవాడు. బీదవారి కుటుంబాన్ని ఆదుకోవాలని పరువురు కోరారు.

## ఉరి వేసుకుని యువతి మృతి



కృష్ణవేణి (ఫైల్)

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఉరి వేసుకుని యువతీ మృతి చెందిన సంఘటన శనివారం కల్వకుర్తి పట్టణంలో చోటు చసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు కల్వకుర్తి పట్టణంలోని తిలక్ నగర్ కాలనీకి చెందిన కృష్ణవేణి 24 తన ఇంటిలో ఫ్యాన్ కు ఉరివేసుకొని మృతి చదడం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, ఇటీవల కృష్ణవేణికి పెళ్లి సంబంధం కుదిరిందని, చిన్నప్పుడే తండ్రి మరణించినట్లు తెలిపారు, మృతురాలికి ఇద్దరు చెల్లెళ్ళు, తల్లి ఉన్నారు, మృతికి గల కారణాలు తెలియలేదు, తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మాధవరెడ్డి పేర్కొన్నారు.

## విద్యుత్ వైరు చోరీ

**గోపాలపేట మేజర్ న్యూస్ :** ఏదుల రిజర్వాయర్ లో ఉన్న వ్యవసాయ మోటార్ కు ఉన్న విద్యుత్ వై రు చోరీకి గురైందని అనంతపురం గ్రామానికి చెందిన రైతు రంగసామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి ఏదుల మండలం అనంతపురం గ్రామానికి చెందిన కే రంగస్వామి రైతు ఏదుల రిజర్వాయర్లు లో మోటార్ బిగించి వ్యవసాయం చేస్తున్నారు అయితే శనివారం ఉదయం వెళ్లి చూడగా మోటారుకు ఉన్న విద్యుత్ వైరు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారని ఫిర్యాదు చేసినట్టు తెలిపారు అదేవిధంగా పక్కన ఉన్న కడారి మల్లేష్ కొమ్ము రాములు తలకంటి తిరుపతిరెడ్డి కి సంబంధించిన మోటారు వైర్లు దొంగతనానికి గురైనట్లు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు

## పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన టెర్రరిస్టులను అరెస్టు చేసి శిక్షించాలి

### - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ




**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన టెర్రరిస్టులను అరెస్టు చేసి శిక్షించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తెలిపారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని యూటీఎఫ్ భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సాగర్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పహల్గాం ఉగ్ర దాడిలో 26 మంది చనిపోయారని పాకిస్తాన్ ఇండియా మధ్యన యుద్ధానికి దారి తీసిన సంఘటనకు పాల్పడిన దోషులను ఇంటలిజెన్స్ ఇంత నెట్వర్క్ పెట్టుకొని ఇప్పటికీ అరెస్టు చేయకపోవడం వారిని గుర్తించకపోవడం దురదృష్టకరమన్నారు, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తో మంచి సంబంధాలు ఉన్నాయని మిత్రుడని చెప్పే మోడీ ఏలాంటి ఒప్పందం లేకుండా రెండు దేశాల కంటే ముందే నేను జోక్యం చేసుకొని ఇండియా పాకిస్తాన్ యుద్ధాన్ని విరమింప చేశానని మోడీ ప్రకటించడం వెనక అంతర్యం ఏమిటని ప్రశ్నించారు, మోడీ ఈ విషయంపై నోరు విప్పలేదని ఏలాంటి ప్రకటన చేయలేదని దీనిపై మోడీ సమాధానం చెప్పాలని అన్నారు. ఈ దేశంలో పుట్టి దోపిడీ వ్యవస్థ పై తమదైన పంతాలో పోరాడుతున్న మావోయిస్టులు చర్చలకు సిద్ధమని చెప్తున్నప్పటికీ ప్రభుత్వం వారిని చంపేస్తామని అమిత్ షా చెప్తున్నారని ఇది అప్రజా స్వామీకమైన సంఘటనాన్ని చంపే హక్కు ప్రభుత్వానికి ఎవరిచ్చారని అన్నారు. తప్పు చేస్తే చట్టపరంగా శిక్షించటానికి కోర్టులు ఉన్నాయని అన్నారు. భూటకపు ఎన్కౌంటర్లు ఆపిమావోయిస్టులతో చర్చలు జరపాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అనేకసార్లు మోడీని కలిసొస్తున్నప్పటికీ మోడీ నుండి ఎలాంటి సహకారం లేదని రాష్ట్రానికి నిధులు ఇవ్వడంలో కేంద్ర సర్కారు పై ఒత్తిడి తేవాలన్నారు. రైతు భరోసా రైతులందరికీఅందరికీ అందలేదని రెండు లక్షల రుణమాఫీ చేసి రైతులందరికీ రైతు భరోసా అందేటట్లుగా చూడాలన్నారు, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ దళారులు మోసాలకు పాల్పడకుండా రైతులను ఆదుకోవాలన్నారు, రైతులకు విత్తనాలు అందుబాటులో ఉంచి అన్ని విధాల రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ రజదోత్సవాల సందర్భంగా కెసిఆర్ ఒక్క నిమిషం కూడా బిజెపి పై మాట్లాడకపోవడం పైన కవిత రాసిన లేక కు కేసిఆర్ సమాధానం చెప్పాలనీ లేకపోతే ప్రజలకు అనేక అనుమానాలు కలిగించడానికి తావిస్తుందని అన్నారు. రాష్ట్రాల హక్కులను హరిస్తూ మతతత్వ ఎజెండాతో ముందుకెళ్తున్న బిజెపితో టిఆర్ఎస్ కలిసి పనిచేయడానికి సిద్ధపడుతున్నట్లుగ ప్రజలు భావించాల్సి వస్తుందని అనుమానం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు, జిల్లా కార్యదర్శి సభ్యులు ఆర్. శ్రీనివాసులు, బి.ఆంజనేయులు, దేశ్యానాయక్, సి.ఆంజనేయులు జిల్లా కమిటీ సభ్యులు ఏపీ. మల్లయ్య పి. పరశురాములుఎం. శ్రీనివాసులు పి.నరసింహ, శివవర్మ, అశోక్ ,తారాసింగ్ ,నిర్మల, నాగరాజు, బాలస్వామి ,పొదిలి రామయ్య, బాల్ రెడ్డి, జగన్ రామార్జున్ ఉన్నారు.

## తిమ్మాయిపల్లిలో ఘనంగా బొడ్రాయి పండగ ఉత్సవాలు

### - ఆంజనేయస్వామి విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్టాపన



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండలంలోని తిమ్మాయిపల్లిలో శనివారం బొడ్రాయి, ఆంజనేయస్వామి, ధ్వజస్తంభ ప్రతిష్టాపన ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో తెల్లవారుజాము నుంచే గ్రామస్థులు ప్రత్యేక పూజల చేపట్టారు. ఈఉత్సవాలకు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సోదర భావంతో మెలిగి గ్రామాల్లో శాంతియుత వాతవరణాన్ని పెంపొందించాలని కోరారు. అనంతరం ఆంజనేయస్వామి, ధ్వజస్తంభం, బొడ్రాయి (నాభిశిల) వద్ద ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకొన్నారు. బొడ్రాయి ప్రతిష్టాపనోత్సవం సందర్భంగా గ్రామంలో పచ్చటి దోరణాలతో మూడు రోజుల పాటు జలం, ధాన్యం, ధనంతో పాటు పసుపు, కుంకుమ, పూజలతో గ్రామస్థులు బొడ్రాయిని గ్రామ మధ్యలో వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య ప్రతిష్టాపన చేశారు. గ్రామస్థులు, బంధువులు, స్నేహితులు రావడంతో తిమ్మాయిపల్లిలో పండగ, వాతవరణం నెలకొంది. అనంతం ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు గ్రామస్థులు పూలమాల, శాలువతో ఘనంగా సన్మానించారు. అదేవిదంగా ఆంజనేయస్వామి దేవాలయంలో కల్వకుర్తి సీఐ విష్ణువర్ధన్ రెడ్డి సీసీ కెమెరాలను ప్రారంభించారు. తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన రంగినేని లక్ష్మి, తిరుపతిరావు దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ అద్దంకి సునిత, పీఏసీఎస్ చైర్మన్ జెల్ల గురువయ్యగౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పండిత్ రావు, మాజీ ఎంపీపీ గుండె నిర్మల. విజేందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అమ్మ కింది బాల్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాయిని జైపాల్, మాజీ జడ్పిటీసీ భీముడునాయక్, నిర్మల్ రావు. శ్రీపతిరావు, కమలాకర్ రావు, మాజీ సర్పంచులు నాయిని మహేష్, నాయిని తిరుమలేష్ జేసీబీ వెంకటయ్యగౌడ్, గుండె శివ గౌడ్, వంగూరి రాజేష్ గౌడ్, గోరేటి శివ, నాగర్జున, ప్రభాకర్, రమేష్, సురేందర్ రావు, రవి, గ్రామస్థులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సాధారణ ప్రసవంలో 4.5 కిలోల శిశువు జననం

### - మేటర్నిటీవైద్యులు, నర్సింగ్ సిబ్బంది సేవలు అభినందనీయం - మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ ఆర్.రఘు



**నాగర్‌కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో శనివారం నాగర్ కర్నూల్ లోని రామ్ నగర్ కాలనీకి చెందిన ఒక గర్భిణీ రెండవ ప్రసవానికి రాగా స్త్రీ వైద్య నిపుణులు ప్రొఫెసర్ డాక్టర్ నీలిమ, ప్రొఫెసర్ డాక్టర్ సుప్రియ వారి బృందం ఆమెకు సాధారణ ప్రసవం చేయగా 4.5 కిలోల మగ శిశువు జన్మించినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్.రఘు తెలిపారు. జన్మించిన శిశువు ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపారు.స్త్రీ వైద్య నిపుణులు ప్రొఫెసర్లు డాక్టర్ నీలిమ డాక్టర్ సుప్రియ, డాక్టర్ కవిత డాక్టర్స్ బృందం ఏప్రిల్ నెలలో 423 సాధారణ,సిజరియాన్ డెలివరీలు వచ్చిన గర్భవతులకు చేసినట్లు తెలిపారు. ఈ మే నెలలో నేటికి 300 ప్రసవాలు జరిగాయని ఆయన తెలిపారు. గర్భవతులకు ప్రసవాలు చేయడమే కాక, కుటుంబ నియంత్రణ సేవలు,ఇతర గర్భకోశ వ్యాధుల అన్ని రకాల ఆరోగ్య ,వైద్యసేవలు అందిస్తున్నారని వారిని అభినందించారు. సోమవారం నుండి శనివారం వరకు ప్రత్యేకంగా గర్భవతులకు ఉదయం 9 గంటల నుండి 2వరకు ఓపి సేవలు అందుతున్నాయని,వారంలో 24 గంటల పాటు ప్రసవాలు ఆసుపత్రికి వచ్చిన గర్భవతులకు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. నర్సింగ్ ఆఫీసర్లు ప్రత్యేకంగా ప్రసవాలపై9మంది మిడ్ వైఫ్ ప్రత్యేక శిక్షణ పొందిన నర్సింగ్ ఆఫీసర్లు ఉన్నారని,వీరు సాధారణ ప్రసవాలు, ఇతర ప్రసవా సేవలపై ప్రత్యేక శిక్షణ పొందడంతో ప్రసవాసేవలు సులువుగా చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో స్త్రీ వైద్య నిపునులు డాక్టర్ డి.ఝాన్సీ,డాక్టర్ శ్రావణి,డాక్టర్ శిరీష,డాక్టర్ శృతి, డాక్టర్.ఐమాన్, డాక్టర్ మహమ్మద్ భాను,నర్సింగ్ ఆఫీసర్లు సువేద,రేణుక పద్మావతి,పద్మ,కవిత,పుష్పలత,కవిత లు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూరం విజయోత్సవం సందర్భంగా దేశంలోనే మొదటి రక్తదాన శిబిరం



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ఆపరేషన్ సింధూర్ విజయోత్సవాని పురస్కరించుకొని భారతదేశంలోనే మొదటి రక్తదాన శిబిరం యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు తెలిపారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్ఎల్ మురళీకృష్ణ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. మురళీకృష్ణ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ పేరిట దేశంలోనే ఖిల్లా గణపురం మండలంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన యువశక్తి ఫౌండేషన్ ఫౌండర్ కాగితాల మధును రక్తదాన శిబిరానికి సహకరించిన యువకుల్ని అందరినీ అభినందించారు. కాగితాల మధు మాట్లాడుతూ జననీ కంటే జన్మభూమి గొప్పది ఎంతోమంది జవాన్ లు దేశ భద్రత కోసం వాళ్ళ ప్రాణాల్ని తృణంగా పెట్టేస్తున్నారు అలాంటి జవాన్లకు ఏదైనా ఆపద వస్తే రక్తం ఇచ్చి ప్రాణాల్ని కాపాడడానికి భారతదేశ యువత సిద్ధంగా ఉంది అని తెలిపారు.ఆగారం ప్రకాష్ మాట్లాడుతూ బ్లడ్ డొనేషన్ అనేది ఒక నిండు ప్రాణాన్ని కాపాడుతుంది. అవసరం వచ్చినప్పుడు యువకులందరూ బ్లడ్ డొనేషన్ చేయడానికి సిద్ధంగా ఉండాలని తెలిపారు. అనంతరం 45యూనిట్ల రక్తాన్ని సేకరించి ఇండియన్ రెడ్ క్రాస్ కి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఎల్ మురళీకృష్ణ, ఫౌండేషన్ ఫౌండర్ కాగితాల మధు, ఆగారం ప్రకాష్, బుచ్చిబాబు గౌడ్, మహేందర్, మునగాల బాబు యువకులు పాల్గొన్నారు.

## సీనియర్ వీడియో జర్నలిస్టుకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



**పాలమూరు మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ కు చెందిన సీనియర్ వీడియో జర్నలిస్టు తౌహిద్ ఈరోజు ఉదయం ఆకస్మికంగా మరణించారు. విషయాన్ని స్థానిక పాత్రికేయుల ద్వారా తెలుసుకున్న మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి బోయపల్లి గేట్ వద్ద గల మజీద్‌లో తౌహిద్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యంగా ఉండాలని, తౌహిద్ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే గారితో పాటు ఫయాజ్, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు సాదుల్లా, ప్రవీణ్ కుమార్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నరేందర్ చారి, నరేందర్ గౌడ్, చింతకాయల రవి, వెంకటేష్, సతీష్, రామకొండ, షాబుద్దీన్ ఉన్నారు.

## మండల కేంద్రంలో సింధూర్ ర్యాలీ



**తెలకపల్లి మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలో శనివారం సాయంకాలం భారత్ పాక్ యుద్ధంలో భారత జవాన్లకు మద్దతుగా సింధూర్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని రచ్చ కట్ట నుండి వివేకానంద చౌరస్తా వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ వాదులంతా కలిసి అద్భుతమైన ఆపరేషన్ సింధూర ర్యాలీని నిర్వహించడం జరిగింది. పహాల్గంలో తీవ్రవాదులు చేసిన మారణకాండ దారుణమైన విషయమని ఇలాంటి సంఘటనలు భారతదేశంలో అనేకం జరిగాయని టెర్రరిజానికి వ్యతిరేకంగా భారత పోరాటం చేస్తున్నదని ఆయన అన్నారు. పాల్గాం లాంటి దాడులు చేస్తే భారతదేశ ఊరుకునే ప్రత్యక్ష లేదని చర్యకు ప్రతిచర్య ఉంటుందని ఆయన అన్నారు. భారత దేశ రక్షణ కేంద్ర ప్రభుత్వ ధ్యేయమని దేశ రక్షణ కోసం ఎంత దూరమైన ప్ర యాణం చేస్తుందన్నారు తీవ్రవాదం ప్రపంచానికి ప్రమాదమని అలాంటి దాన్ని కూకట్వేలతో పేల్చిన తీసివేయాలని అని అన్నారు. మండల బిజెపి అధ్యక్షుడు చిన్నారెడ్డి, మాజీ అధ్యక్షులు నరేంద్ర చారి, రమణారెడ్డి తో పాటు జాతీయ వాదులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలు వేధింపులకు గురైతే షీటీమ్‌కు చెప్పండి




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి జూనియర్ కళాశాల వద్ద సప్లమెంటరీ ఇంటర్మీడియట్ విద్యార్థులకు షీ టీం పోలీసులు మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, మహిళలపై వేధింపులు, ర్యాగింగ్, బ్లాక్మెయిలింగ్, సోషల్ మీడియా మొదలగు సమస్యలపై విద్యార్థులకు షి టీమ్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీం పోలీసులు చెన్నయ్య, బాలరాజు లు మాట్లాడుతూ మహిళలకు విద్యార్థులకు షి టీమ్ పోలీసులు అండగా ఉంటారని ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, వేధింపులకు గురైన షీ టీమ్ పోలీసులను నేరుగా సంప్రదించవచ్చు, లేదంటే షీ టీం 8712670398 నెంబరు కి కాల్ చేసి సమస్య ని చెప్పవచ్చు అని కంప్లైంట్ ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగ ఉంచడం షీ టీం యొక్క ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భరోసా సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని ఒంటరి మహిళలకు, వేధింపులకు గురైన వారికి, చైల్డ్ మ్యారేజెస్ సంబంధించిన మహిళలకు విద్యార్థులకు భరోసా సెంటర్లో కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని బాధిత మహిళలు భరోసా సెంటర్ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి షి టీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్య, జ్యోతి, కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ : ఉప్పల



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని ముకురాల గ్రామం లో తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ సహకారంతో గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లను పంపిణీ చేశారు. కల్వకుర్తి నియోజవర్గంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు గణేష్ తెలిపారు, ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాష్ రావు, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, పూరీ రమేష్, ముకురాల గ్రామ మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు రేరయ్య, జంగయ్య, షఫీ,శరత్, మల్లేష్,పరశు రాములు, మల్లేష్, ఆశ వర్కర్లు, మహిళలు తదితరులు ఉన్నారు.

## మక్తల్ బస్టాండ్‌లో ఫింగర్ ప్రింట్ డివైస్‌తో తనిఖీలు



**మక్తల్ మేజర్ న్యూస్** జిల్లా యస్ పి యోగేష్ గౌతమ్ ఐపియస్ ఆదేశాల మేరకు మక్తల్ బస్టాండ్ నారాయణపేట రోడ్డు క్రాస్‌లో దొంగతనాలు నిర్మూలించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మక్తల్ పోలీసు కానిస్టేబుల్ మహేష్ తెలిపారు. శనివారం మక్తల్ బస్టాండ్‌లో ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని, బస్టాండ్ లో ప్రయాణికుల మాటున కొంతమంది వ్యక్తులు రద్దీగా ఉన్న సమయంలో దొంగతనాలకు పాల్పడుతున్నారని అలాంటి వాటికి చెక్ పెట్టడానికి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ప్రజలు ప్రయాణికులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. బస్టాండ్ లో ప్రయాణికులు బస్సు ఎక్కి దిగే సమయంలో జాగ్రత్తలు పాటించాలని తమ విలువైన బంగారు వస్తువులను బ్యాగులను, పర్సులను జాగ్రత్తగా ఉంచుకోవాలని,అపరిచిత వ్యక్తులు ఏమైనా తినుబండరాలిస్తే తీసుకోరాదని ప్రయాణికులకు సూచించారు. అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే డయల్ 100 కి లేదా లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలి

### - సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కేశవులు గౌడ్



**తెల్కపల్లి మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే కేశవులు గౌడ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీశాఖ మహాసభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొనివారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ప్రారంభమై వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గ్రామ గ్రామాన పార్టీ శాఖ మహాసభ సమావేశాలు నిర్వహించి అరుణ పతాకాలను ఎగురవేయాలని కోరారు. అదేవిధంగా అర్హులందరికీ ఇందిరమ్మ మంజూరు చేయాలని, ఇందిరమ్మ ఇండ్లు గ్రామంలో ఎంతమంది లబ్ధిదారులకు మంజూరయ్యాయి తదితర వివరాలను గ్రామపంచాయతీ నోటీస్ బోర్డుపై లిస్టు పెట్టాలని అలాగే రాజీవ్ యువ వికాసం పథకంలో దరఖాస్తు పెట్టుకున్న ప్రతి నిరుపేద యువకులకు సివిల్ స్కోర్ తో సంబంధం లేకుండా లోన్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి గ్రామ కార్యదర్శి బుగ్గ స్వామి, సహాయక కార్యదర్శి బిచ్చలు, మరియు సిపిఐ గ్రామ సీనియర్ నాయకులు పి ఉషన్న, కృష్ణయ్య, రాములు, మల్లేష్ , బాలేశ్వరయ్య, కురుమయ్య, అన్నదాసు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఇలా వచ్చి అలా వెళ్ళిపోయారు : తహసిల్దార్ బదిలీ

**మల్దకల్ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం పక్కనే మల్దకల్ మండలానికి ఎంతో ప్రత్యేకత ఉంది ఇదే మండలంలో ప్రతిష్టాత్మకమైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఉన్నది. గద్వాల టు ఐజ మెయిన్ రోడ్డు ఆనుకొని ఉన్న మల్దకల్ మండలం గద్వాల జిల్లా కేంద్రానికి దీటుగా ఇక్కడ అభివృద్ధి పరుగులు పెడుతుంది. అయితే ఈ మండలంలోని తహసిల్దార్ గా పని చేయాలంటే ఎంతో అనుభవం ఉన్న వారిని ఎంచుకొని ఇక్కడ పోస్టింగ్ ఇస్తూ వచ్చారు. గత నెల ఫిబ్రవరి నెలలో షాహిదా బేగం నూతన తహసిల్దార్ గా జుబేర్ మొహిద్దిన్ బదిలీపై ఇక్కడికి వచ్చింది. మూడు నెలలు కూడా పూర్తి కాకముందే ఆమె ఇక్కడి నుంచి వికారాబాద్ కు బదిలీ అవ్వడం స్థానికంగా ఈ అంశం చర్చనీయాంశంగా మారింది. కాగా ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహించిన జుబేర్ మొహిద్దిన్ హైదరాబాద్ లో సర్వేర్ డిపార్ట్మెంట్ పై బదిలీ వెళ్లారు. ఈ బదిలీ వ్యవహారం వెనక రాజకీయ హస్తం ఉందని స్థానికంగా చర్చించుకుంటున్నారు. గతంలో ఇదే మండల తహసిల్దార్ గా హరికృష్ణ, తర్వాత జుబేర్ మోహిద్దీన్ సంవత్సరం ఆరు నెలలు పాటు పని చేసి ఈ మధ్యకాలంలోనే బదిలీ అవ్వగా,నాలుగు నెలలు పూర్తికాకముందే షాహిదా బేగం బదిలీ అవ్వడం వెనుక అంతర్యం ఏమిటని కొందరు ప్రశ్నిస్తున్నారు. తమకు అనుకూలంగా ఉన్నవారికి స్థానచలనం కలిగించకుండా ఇక్కడ పనిచేసేందుకు రాజకీయ నాయకులు పైరవీలు చేస్తున్నట్లు నష్టంమవు తుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. తహసిల్దార్ వారం రోజులు కావస్తున్న సంబంధిత అధికారులు కొత్తవారిని నియమించకపోవడంతో ప్రజలు వివిధ పనులు నిమిత్తం వచ్చి పనులు కాక వెళ్ళిపోతున్నారు. జిల్లా అధికారులు కూడా తహసిల్దారులను నియమించకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోవడం లేదన్నారు. డిప్యూటీ తహసిల్దార్ ఝాన్సీ రాణి కు ఇన్చార్జి ఇవ్వడంతో నూతన తహసిల్దార్ లేకపోవడంతో కొన్ని పనులు కావడం లేదని రైతులు ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి వెంటనే మల్దకల్ కు నూతన తహసిల్దార్ ను నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ముగిసిన ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు

### -డిఇఓ రమేష్ కుమార్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ప్రతి ఉపాధ్యాయుడు వృత్తి నైపుణ్యం పెంపొందించుకునేందుకు రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారం జిల్లా స్థాయిలో 1934 మంది ఉపాధ్యాయులు, మండల స్థాయిలో 1368 మంది ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు, నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ వెల్లడించారు. శనివారం తిమ్మాజీపేట, బిజినపల్లి, నగర్ కర్నూల్, మండలాలలో కొనసాగుతున్న చివరి రోజు శిక్షణ తరగతులను ఆయన సందర్శించారు. ఉపాధ్యాయులకు రిసోర్స్ పర్సన్లు అందిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు నవీన బోధనా పద్ధతులు, నైపుణ్యాలను జోడిస్తూ మరింత సమర్థవంతమైన తరగతి బోధన పద్ధతులను కొనసాగించాలని, విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడానికి వృత్యాంతర ఉపాధ్యాయ శిక్షణ తరగతులు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈనెల 13వ తేదీ నుంచి వివిధ స్థాయిలలో దశలవారీగా సబ్జెక్టుల వారీగా జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేసిన 25 శిక్షణ కేంద్రాల్లో ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో విద్యార్థులకు మెరుగైన విద్యాను అందించాలని ఆయన సూచించారు. ఆయా మండల విద్యాధికారులు భాస్కర్ రెడ్డి, సత్యనారాయణ శెట్టి ఉన్నారు.

## కల్వాల్‌లో పాస్టర్ల సమావేశం



**నర్వ మేజర్ న్యూస్:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని పాస్టర్లు అందరు ఐక్యముగా ఉండాలనె ఉద్యేశముతో, ప్రొఫెసర్ రవి సార్ లంకాల మరియు వారి స్నేహితులు మైఖేల్ సార్, కిరణ్ సార్ వారి ఆధ్వర్యంలో. కల్వారి ఎంబిచర్చి, కల్వాల్‌లో ఈ సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో పరిసం ప్రాంతాలలో పనిచేస్తున్న 22 మందిపాస్టర్లు పాల్గొన్నారు, వారినూద్దెశించి ప్రొఫెసర్ రవి సార్ మాట్లాడుతూ క్రీస్తును పోలి నడుచుకొని ప్రేమను చాటుతు సేవ చేయాలి అని మాట్లాడడం జరిగింది. సేవకులు అందరూ ఆనందముగా స్పందించడం జరిగింది.

## ప్రభుత్వం మైనార్టీలకు అన్ని సౌకర్యాలు కల్పించింది

### - జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** తెలంగాణ ప్రభుత్వ ం మైనారిటీ విద్యపై దృష్టి సారించి అన్ని సదుపాయాలు కల్పించిందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. శనివారం జిల్లా కార్యాలయంలో మైనారిటీ విద్యాలయాల అడ్మిషన్ ప్రచార పోస్టర్లను కలెక్టరేట్ కార్యాలయంలో ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మైనారిటీ అధికారి అబ్దుల్ రషీద్,ఆర్ ఎల్ సి ఖాజా బహెూద్దీన్, ప్రిన్సిపాల్ ఎలిజబెత్, మఖ్తల్ బాలికల ప్రిన్సిపాల్ ఖాజా మహబూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు

## బక్క లింగాయపల్లిలో భూసర్వే నిర్వహించిన ఆర్డీవో

**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట రాజస్వ మండల అధికారి తాసిల్దార్ అచ్చంపేట మరియు కార్యాలయ సిబ్బంది శనివారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండల పరిధిలోని అక్కారం శివారు లోని బక్క లింగయ్య పల్లి తండా గ్రామస్తులు వారియొక్క భూముల విషయంలో ఎమ్మెల్యే ఆదేశానుసారం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రకారం గ్రామంలో విచారణ నిమిత్తం పట్టాదార్ పాస్ పుస్తకమును యుక్తముగా సర్వేనెంబర్ 115 మోకపై విచారణ చేయడం జరిగింది. తదుపరి ఆర్డీవో మరియు తాసిల్దారు గ్రామస్తులతో మాట్లాడి అందరికీ న్యాయం చేస్తామని గ్రామ రైతులకు తెలిపారు.

## 50 శాతం సబ్సిడీపై జీలుగ విత్తనాలు

### - మండల వ్యవసాయ శాఖ అధికారి తనుజ రాజ్



**చారకొండ మేజర్ న్యూస్ :** పొలాలను సారవంతం చేసేందుకు గానూ ప్రభు త్వం సబ్సిడీపై జీలుగ విత్తనాలు పంపిణీచేస్తోందని మండల వ్యవసాయాధికారి తనుజ రాజు తెలిపారు. చారకొండ మండల కేంద్రంలో ఆగ్రో రైతు సేవా కేంద్రం లో 9 క్వింటాలు జీలుగా విత్తనాలు అందుబాటులో ఉన్నాయి అన్నారు. రసాయన ఎరువులు వేయడం వల్ల భూసారాన్ని కోల్పోతున్నాయని పేర్కొన్నారు. అందుకే తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 50 శాతం సబ్సిడీపై జీలుగ విత్తనాలు పంపిణీ చేస్తోందన్నారు. జీలుగ విత్తనాలు పొలం లో సాగు చేసిన 40రోజులకు దున్నివేసి వరిపంట సాగుచేస్తే రసాయన ఎరువుల వాడకం తగ్గి మంచి దిగుబడి వస్తుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## 26న అచ్చంపేట నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న ఉప ముఖ్యమంత్రి



**అచ్చంపేట మేజర్‌న్యూస్: :** అచ్చంపేట నియోజకవర్గం లో ఈనెల 26న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తో కలిసి పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ మరియు శంకుస్థాపన కార్యక్రమాలలో పాల్గొన్న ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ శనివారం బల్మూరు మండలం గట్టు తుమ్మెన్ గ్రామంలో ఏర్పాటుచేసి బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించారు.సభాస్థలి ఏర్పాట్లను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించి అనంతరం సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలించాలని నాయకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి,బల్మూరు మండల పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి, ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు గిరి వర్ధన్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్,డీసీసీ కార్యదర్శి కాశన్న యాదవ్, మైలారం శ్రీనివాసులు, శివ గౌడ్, స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# బిజి 3 పత్తి విత్తనాలు అమ్మితే కట్టిన చర్యలు

- జడ్చర్ల ఈర్లపల్లి తండాలో యాభై కిలోల నకిలీ విత్తనాల పట్టివేత
- నకిలీ విత్తనాలను రైతులకు అంటగడితే ట్రేడర్ల లైసెన్స్‌లు రద్దు చేస్తాం
- నేటి నుంచి జిల్లాలో టాస్క్ ఫోర్స్ టీమ్‌లతో విత్తనాల తనిఖీలు
- ఏడిఏ వెంకటేష్



**జడ్చర్ల అర్బన్, మేజర్‌న్యూస్:** రైతులకు నకిలీ బి జి 3 విత్తనాలను అంటగడితే విత్తన వ్యాపారుల పై కట్టిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్ అన్నారు. శనివారం జడ్చర్ల మండలం ఈర్లపల్లి తండాలో రైతులు మేఘనాథ్ చంద్య, మేఘనాథ్ రవిల దగ్గర దాదాపు 50 కిలోల బిజి 3 విత్తనాలను విశ్వసనీయ సమాచారం మేరకు జడ్చర్ల సిఐ కమలాకర్ ఎస్సై జయప్రకాష్ లతో కలిసి రైడ్ చేసి పట్టుకున్నట్లు పేర్కొన్నారు. వీరికి శ్రీదేవి ట్రేడర్ కృపాకర్ రెడ్డి అనే వ్యక్తి ఇచ్చినట్లు తమకు సమాచారం ఇచ్చారని పూర్తి విచారణ చేసి చర్యలు తీసుకుంటామని అన్నారు. బి జి 3 పత్తి విత్తనాల సాగు వలన భూమి కలుషితం అవుతుందని ఆ చెట్టు నుంచి వచ్చే పత్తి తో దుస్తులు తయారు చేస్తే ప్రజలకు చర్మ క్యాన్సర్ వస్తుందని అన్నారు. రైతులు ఎవరు కూడా ఈ పత్తి విత్తనాలు సాగు చేయరాదని, దుకాణా దారుల దగ్గర కూడా ఈ విత్తనాలు కొనరాదని అన్నారు. ఎవరైనా బిజి3 పత్తి విత్తనాలు సాగు చేస్తే చేనులో మొక్కలు వచ్చే సమయంలో అనుమానం వస్తె మొక్కల ఆకులు తీసుకుని ల్యాబ్ కి పంపించి పరీక్షలు చేసి అవి బిజి3 విత్తనాలు అయితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా వ్యాప్తంగా 16 టాస్క్ ఫోర్స్ టీమ్ లతో నేటి నుంచి విత్తనాల దుకాణాల పై దాడులు చేస్తామని తెలిపారు. జడ్చర్ల లో రెండు టీంలు పెట్టమని జిల్లా వ్యాప్తంగా దాదాపు 329 విత్తనాల దుకాణాలు ఉన్నాయన్నారు. రైతులు ఎవరు కూడా తెలిసి తెలియక నకిలీ విత్తనాలను కొనరాదని అన్నారు. జడ్చర్ల మండలంలో రెండు రోజుల్లో దాదాపు 4 లక్షల రూపాయల విలువ గల నకిలీ విత్తనాలను పట్టుకున్నట్లు తెలిపారు. ఇంకా తమకు సమాచారం ఉందని దాడులు చేసి నకిలీ పత్తి విత్తనాలను పట్టుకున్నామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు కృష్ణ కిషోర్, గోపీనాథ్, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు స్ప్రింక్లర్ సెట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ







**వంగూరు మేజర్ న్యూస్.** మండలంలోని అర్హులైన రైతులకు మంజూరైన స్ప్రింక్లర్ సెట్లను అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉద్యానవన పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో శనివారం రైతులకు స్ప్రింక్లర్ యూనిట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. అర్హులైన రైతులందరికీ వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ పై అందజేయనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం రైతులకు కావాల్సిన వ్యవసాయ పనిముట్లు అందజేయడంలో విఫలమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ మురళీమోహన్ ఎంపీడీవో బ్రహ్మాచారి వ్యవసాయ అధికారిని ప్రియదర్శిని మండల హార్టికల్చర్ అధికారిని మహేశ్వరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పండితు రావు మండల నాయకులు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు -జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నకిలీ విత్తనాల నియంత్రణకు టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో జాయింట్ యాక్షన్ టీం కలిసి నకిలీ విత్తనాలు నియంత్రణపై చర్యలు తీసుకుంటారని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ మీటింగ్ హాల్ లో డీఎస్పీ లింగయ్య తో కలిసి నకిలీ విత్తనాల విక్రయాలపై ముందస్తు చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏవోలు విత్తన దుకాణాల పై తనిఖీలు నిర్వహించాలన్నారు. సీడ్ డీలర్లు ఎలాంటి పరిస్థితుల్లో నకిలీ విత్తనాలు అమ్మరాదని తెలిపారు. డీలర్లు లూస్ విత్తనాలు ఫేక్ విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఏవోలు వెంటనే కేసులు నమోదు చేయాలన్నారు. డీఎస్పీ మాట్లాడుతూ ఎక్కడ కూడా నకిలీ విత్తనాలు అమ్మకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ఎక్కడైనా నకిలీ విత్తనాలు అమ్మిన సీడ్ వ్యాపారులపై పిడిఎఫ్ కేసు నమోదు చేస్తామని తెలిపారు. 2024లో నకిలీ విత్తనాల మీద 8 మందిపై పిడిఎఫ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పీడీ యాక్ట్ నమోదు చేస్తే వారు ఒక సంవత్సరం జైలులో శిక్ష అనుభవించాల్సి వస్తుందన్నారు. సీడ్ డీలర్లు సహకరించి నకిలీ విత్తనాల నిరోధానికి కృషి చేయాలన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ మాట్లాడుతూ జిల్లాలో సీడ్ వ్యాపారులు తమకు సహకరించి నకిలీ విత్తనాలు లేకుండా చూసుకోవాలన్నారు. ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఉన్నట్లు తెలిస్తే తమకు గానీ ఎస్పీకి గానీ సమాచారం ఇస్తే వారి పేరు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ సమావేశంలో డిఏవో, ఎడిఏ ఎస్ హెచ్ ఓ డీలర్స్ తదితరులు పాల్గొన్నారు.

## 97.91 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టివేత : ట్రైనీ ఎస్సై గాయత్రి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్ :** నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కోమటి చందు తండ్రి కోమటి బాల వర్ధన్ అనే వ్యక్తి ఇంటి వద్ద పిడిఎస్ రైస్ ను టీ ఎస్ 03 యూబి 1366 బొలెరో వాహనంలో లోడ్ చేస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు సివిల్ సప్లై అధికారి డిటి కాళ్లప్ప, రూరల్ పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకొని విచారించగా 211బ్యాగ్ లు 97.91 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ డిటి కాలప్ప పంచనామా అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ట్రేని ఎస్సై గాయత్రి గారు తెలిపారు. రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా పిడిఎస్ రైస్ నీ నిల్వ ఉంచిన, అమ్మిన, రవాణా చేసిన చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు
వనపర్తి జిల్లా :
పెబ్బేరు, పానగల్, ఖిల్లఘణపురం,
ఏదుల, కొత్తకోట రూరల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు
సంప్రదించాల్సిన నెంబరు
9948271112